ఊరి దగ్గర పొలం, ఇల్లు అమ్మి సిటీలో ముచ్చటగా మూడు గదుల ఇల్లు కట్టించాం—రెండు గదుల్లో మేము వుంటూ, ఒక గది అద్దెకివ్వాలనే ఆలోచనతో.

పునాదులు దగ్గర్నుంచీ ఇంటికి వెల్ల వేసేవరకు ప్రతిదీ దగ్గరుండి చేయించాను. ఎండలో మాడిపోతూ, దప్పికతో గొంతు ఎండుకు పోతున్నా—పనివాళ్లకు బాగా చేయమని పని పురమాయించేదాన్ని. ఎండలో పనిచేస్తూ కూలీలు ఎండను మర్చిపోతారు. కాని, పైన వుండి పనులు పురమాయిస్తుంటే, ఎండమరీ మండిపోతున్నదనిపించేది. ఎండ మొగం ఎరుగక, ఇంటిపట్టున నీడలో పెరిగిన దాన్ని-ఇల్లు కట్టించడం పూర్తయ్యేసరికి నా ఒంటి రంగే మారిపోయింది. అప్పుడు నన్ను చూసిన వాళ్లు నేను బాగా నలుపే అనుకుంటారు.

అదీగాక, ఎండాకాలంలోనే ఇల్లు కడితే మంచిదని స్నేహితులు, మేస్త్రీ అన్నారు. పని కుంటుపడకుండా రోజూ జరగాలంటే, ఎండాకాలంలోనే ఇల్లుకట్టాలన్నారు.

పిల్లలు కూడా ఇబ్బందులు పడ్డారు. వాళ్లకు టైమ్‌కి అన్నాలు పెట్టలేక పోయాను. సాయంత్రం అలిసిపోయివచ్చి పిల్లల్ని కసురుకునేదాన్ని. ఇంట్లో నేను లేకపోయేసరికి మధ్యాహ్నాల్లో పిల్లలిద్దరూ రోడ్లమీద ఆడడంతో బక్కచిక్కి నల్లబడ్డారు.

మాకు స్వంత ఇల్లు వుండబోతుందనే సంతోషంలో

నవ్వింది.

వరలక్ష్మి ఇల్లుకట్టి మూడేళ్లవుతున్నది. రెండు వాటాలు అద్దెకిచ్చింది. ఆమె సలహాలు తీసుకోవడం ఎంతైనా అవసరం అనిపించింది. అదే అడిగాను. "మూడేళ్లుగా ఇల్లు అద్దెకిస్తున్నా మొన్న నేనూ మోసపోయాను." అంది వరలక్ష్మి.

"రెండు నెలల అద్దె అడ్వాన్సుగా తీసుకుంటే, ఏం మోసపోతాం. ఇన్ని రోజులూ మనం అద్దెకొంపల్లోనేగా వున్నది. మనం అద్దె ఎట్లా యిచ్చేవాళ్లమో, అల్లాగే పుచ్చుకుంటాం." అన్నాను.

వరలక్ష్మి పెద్దగా నవ్వుతూ, "ఈ మాత్రం నాకు తెలీదనా. వచ్చేవాళ్లు ఎట్లాంటి వాళ్లని నువ్వు కనుక్కోగలవు? మనలాగా కుటుంబీకులైతే ఫర్వాలేదు." అంది..

"స్టూడెంట్సుకు అద్దెకివ్వొద్దా అయితే" అన్నాను.

"స్టూడెంట్సుకు ఇస్తే నీ ఇంట్లో అమ్మాయిలు లేరు గనుక నీకు సమస్యలు రావు. పక్కింట్లో వాళ్లు స్టూడెంట్సును ఖాళీ చేయించమని, ఇకముందు స్టూడెంట్సుకు అద్దెకివ్వొద్దని పోరు పెడతారు."

"అయితే ఉద్యోగినులకో, చదువుకునే అమ్మాయిలకో ఇస్తానయితే. అప్పుడప్పుడు పలకరించడానికి పక్కన తోడు కూడా వుంటుంది" అన్నాను.

"అలాగే అనుకొని, తొందరపడి, నేను ఓ అమ్మాయి వస్తే ఇల్లు అద్దెకిచ్చాను. మీ అన్నయ్యతో సంప్రదించ



'మెరిసేదంతా మేలిమికాదు' అంటారు. ఆదర్శాలు వల్లించేవారు చవకబారుగా ప్రవర్తించడం, మొరటుగా కనిపించేవారు ఉదాత్తంగా వ్యవహరించడం చూసినప్పుడు ఆశ్చర్యంగానే వుంటుంది. ఐతే, ఎవరు ఎటువంటి వారో, ఎవరి నిజస్వరూపాలు ఏ విధంగా వుంటాయో, కాలమే నిరూపిస్తుంది. కానీ, అంతవరకూ ఆగకుండా—తొందరపడితే... ఏమౌతుంది?

# నిజం

అన్ని ఇబ్బందుల్ని ఎప్పటికప్పుడు మరిచిపోయాం. ఇల్లుకట్టడం పూర్తవడంతో, హాయిగా, గుండెనిండా వూపిరి పీల్చుకున్నాం. స్నేహితుల్ని బంధువుల్ని పిలిచి, గృహప్రవేశం ఆర్భాటంగా చేశాం. స్నేహితులకు ఇల్లు చూపిస్తూ, చాలా శ్రమపడ్డానని ఎంతో గర్వంగా చెప్పాను.

నా మాటలు విన్న నా స్నేహితురాలు వరలక్ష్మి, "ఇల్లు కట్టుకున్నాం అనే సంతోషంలో ఎంతైనా శ్రమపడతాం. నన్నడిగితే, ఇల్లు కట్టిచూడు సామెతను, ఇల్లు అద్దెకిచ్చి చూడు' అని మార్చమంటాను" అంది.

"ఈ రోజుల్లో ఇల్లు అద్దెకు దొరకడమే కష్టమవుతున్నదే" అన్నాను అయోమయంగా చూస్తూ.

"ఎంతకష్టమో ఇల్లు అద్దెకిచ్చి చూడు నీకే తెలుస్తుంది" అంది. నన్నో వెర్రిదాన్ని చూసినట్లు చూసి

కుండానే అడ్వాన్సు తీసేసుకున్నాను. కొత్తగా ఉద్యోగంలో చేరానండీ, సామాను పెద్దగా లేదని, సూటుకేసు, బకెటు, స్టౌ, రెండు గిన్నెలు, పరుపు చుట్టతో దిగింది. ఉద్యోగస్థురాలికి ఇల్లు అద్దెకిచ్చానని మహా గర్వ పడ్డాను. నాలుగు రోజులు గడిచే సరికి, ఇంటికి ఇద్దరు మగవాళ్లు వచ్చారు. తన ఆఫీసులో పని చేసేవారని పరిచయం చేసింది. సరే అనుకున్నాను. రాత్రం తా వున్నారు. మీ అన్నయ్యేమో క్యాంపుకెళ్లారు. ఆ రోజు నాకు కంటిమీద కునుకు పట్టలేదు. గుండెల్లో గుబులు పుట్టింది.

"సాయంత్రం పోలీసులు వచ్చి ఆ అమ్మాయిని అరెస్టుచేశారు. సంసారుల కొంపల్లో వుంటే కనుక్కోలేమనుకున్నావా అని పోలీసులు బండబూతులు తిట్టారు. ఇట్లాంటి వాళ్లకు అద్దెకెందుకిచ్చారని నన్ను కోప్పడ్డారు" అని తన అనుభవాన్ని వివరించింది.

గృహప్రవేశం సంతోషంగా జరిగిపోయింది. కానీ మనసులో ఏదో మూల వరలక్ష్మి మాటలు తొలుస్తూనే వున్నాయి.

ఆ తర్వాత వారం రోజులకు తలుపు కొట్టిన శబ్దం! వెళ్లి తలుపు తీశాను. తలుపు దగ్గర ఒకమ్మాయి నిలుచొని వుంది. ఇరవై ఏళ్లు వుండొచ్చు. పల్చగా, నాజుగ్గా పొడుగ్గా వుంది. చామనఛాయ, రింగుల జుట్టు, పొట్టిజడ, పెద్దకళ్లు. 'ఎవరుకావాలి?' అన్నాను.

"టులెట్ బోర్డు చూసి వచ్చాను" అంది.

ఆ బోర్డు పెట్టినట్టు, అంతవరకూ జ్ఞాపకమేలేదు.

"నాపేరు నిర్మల, ఐ.టి.ఐ.చదివాను. ప్రయివేటు కంపెనీలో కొత్తగా ఉద్యోగంలో చేరాను." అంది.

నాకు తెలీకుండానే నా కళ్లు ఆ అమ్మాయిని నఖశిఖ



– ఎన్నెయ

పర్యంతం పరిశీలిస్తున్నాయి. నా సంస్కారం నన్ను నిలేసింది. ''ఇల్లు అద్దెకిస్తానని బోర్డు కట్టావు. వచ్చిన వాళ్లను హీనంగా చూస్తున్నావు'' అని. మర్యాద కోసం ''రండి, చూద్దురుగాని'' అని గది తలుపులు తీశాను.

''ఇల్లుబాగుంది. అద్దెఎంత?'' అని అడిగింది.

''రెండొందలు. రెండునెలలు అద్దె అడ్వాన్సుగా యివ్వాలి'' అన్నాను.

అంతే... రెండొందలు చేతిలో పెట్టి ''రేపే నా సామాను తెచ్చుకుంటాను. సామానంటే పెద్దగా ఏంలేదు లెండి. ఓ రిక్షాలో అంతా వచ్చేస్తుంది'' అంది.

మళ్లీ వరలక్ష్మి మాటలు గుర్తొచ్చాయి. ఉద్యోగం చేసే ఒంటరి వాళ్లకు ఎంతసామాను వుంటుందేమిటి అనుకున్నాను.

మళ్లీ రేపు రండి, మావారు వుంటారని చెప్పకుండా వెంటనే అడ్వాన్సు తీసుకున్నానే... తొందరపడ్డానేమో, సాయంత్రం ఆయన ఆఫీసునుంచి వచ్చేవారు. ఆయన కూడా మాట్లాడి వుంటే బాగుండేది. ఎందుకంత తొందరపడ్డాను, అంతా వరలక్ష్మి చెప్పినట్టు జరిగిందేమిటి?

మనసంతా గజిబిజిగా తయారయింది. ఆ అమ్మాయి గురించే మళ్లీ మళ్లీ చిలువలు పలువలుగా చిత్రించుకున్నాను.

ఆ అమ్మాయి ఊరేదో అడగలేదు. ఒక్కతే వుంటుందా? ప్రస్తుతం ఎక్కడ వుంటుందో అడగలేదు. అన్నీ తెలుసుకొని ఇల్లు అద్దెకిచ్చి వుంటే బాగుండేది. తెలివి తక్కువ దద్దమ్మను అని నన్ను నేను తిట్టుకున్నాను.

సాయంత్రం ఆఫీసు నుంచి మావారు రాగానే విషయం చెప్పాను. వివరాలేం అడక్కుండా అడ్వాన్సు తీసేసుకోవడం తప్పేనేమోనని నసిగాను.

''ఇట్లా ఆడవాళ్లే అనుమానాలు పెంచుకుంటే, ఈ దేశంలో ఒక్క స్త్రీ కూడా ఉద్యోగం చేయలేదు. ఆ అమ్మాయికి కుటుంబ సమస్యలుండొచ్చు. లేదూ, ఉద్యోగం చేస్తూ స్వేచ్ఛగా బతకాలని అనుకుంటూ వుండొచ్చు. పిచ్చి పిచ్చి అనుమానాలు పెంచుకోక'' అని మందలించారు.

నిర్మల ఉదయాన్నే సామానుతో రిక్షాలో వచ్చింది. వస్తువుల్ని అరగంటలో సర్దుకొని, స్నానం చేసి, వంట ప్రారంభించింది.

పక్కగదిలో నిర్మల ఏం చేస్తున్నదో శబ్దాల్ని బట్టి ఇట్టే తెలిసిపోతుంది.

తలుపు కొట్టి గదిలోకి వెళ్లాను. ''రండి, కూర్చోండ''ని చాపవేసింది. ఇల్లుపరికించి చూశాను. వస్తువుల్ని ఎట్లా సర్దుకుందోనని. ఎవరో పరాయి వాళ్లింట్లోకి వచ్చినట్లు ఫీలయ్యాను.

''సౌకర్యంగా వుందా'' అని నిర్మలను అడిగాను.

''ఇల్లుబాగుందండీ. చాలా ప్లానుగా కట్టారనుకుంటాను'' అంది.

''అవునండీ, ఈ గది అద్దెకివ్వాలనే వుద్దేశ్యంతోనే కట్టాం.'' అన్నాను.

అంతలో పిల్లలిద్దరూ దెబ్బలాడుకొని ఏడుస్తుంటే లేచి వచ్చేశాను.

నిర్మల ఆఫీసుకు వెళుతున్నప్పుడు, తిరిగి సాయంత్రం వస్తున్నప్పుడు ఆమెను అదేపనిగా గమనిస్తున్నట్టు నాలుగు రోజులకు గానీ నాకు తట్టలేదు. ఛీ—పాడుబుద్ధి! నిర్మల మంచి అమ్మాయి, దీనికంతా కారణం వరలక్ష్మే-శుభమా అని గృహప్రవేశం చేస్తుంటే, అశుభం మాట్లాడింది—అనుకున్నాను.

ఈనాలుగు రోజుల్నుంచీ నిర్మల గురించి నేనెంత వికారంగా ఆలోచించిందీ ఆమెకు తెలిస్తే...

ఆ రోజు ఆదివారం. మధ్యాహ్నం భోజనాలు అయ్యాక, నడుంవాల్చాను. కునుకుపట్టిందో లేదో, ఉలికిపాటున మెలకువ వచ్చింది. బంధువులు ఎవరైనా వచ్చారేమోనని కళ్లు తెరిచి చూశాను. ఎవరూ లేరు. మావారు, పిల్లలు గాఢనిద్రలో వున్నారు. పక్కగదిలోంచి మాటలు వినబడుతున్నాయి.

పక్కమీంచి లేచి, నిర్మల గది దగ్గరకు వచ్చాను. ఓ మగగొంతు జోకు వేసింది. నిర్మల బిగ్గరగా నవ్వుతోంది. నా కాళ్లు వణికాయి.

అంతలో మాటలు ఆగిపోయాయి. కాసేపు అక్కడే నిలుచున్నాను. మళ్లీ మాటలు వినిపించాయి. మళ్లీ నాలో వణుకు ప్రారంభమయింది.

భయందేనికి, ఈ ఇల్లు నాది.. ఇంటికి పోలీసులు వచ్చి గొడవ చేయకముందే, తేల్చుకోవడం మంచిది అనిపించింది. ఎక్కడలేని మొండి ధైర్యం వచ్చింది.

ముందూ, వెనకా ఆలోచించడానికి ఇది సమయం కాదు అనిపించింది. తలుపు కొట్టాను. నిర్మల తలుపు తీసింది. టేప్ రికార్డు గొంతు నొక్కి వేస్తూ ''రండి, కూర్చోండి'' అని ఆహ్వానించింది నిర్మల. □